


అర్జున్ సమాచారం

PRGI NO: TGTEL/25/A5314

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ హైదరాబాద్ రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శుక్రవారం 26, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 177 | పేజీలు : 8 , వెల.2.00

# తుంగభద్ర గేట్ల

# పునరుద్ధరణ చరిత్రలో నిలిచిపోతుంది

- పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉంది
- మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం
- కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు..
- చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుంది
- తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని
- రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారం..
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లు ప్రారంభించారు. కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు.





2 లో..

## ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట



తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట దక్కింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని మార్గదర్శకాలపై స్టే విధించింది. వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది.

2



## వెనెజువెలా భూకంపాన్ని ముందే హెచ్చరించిన స్మార్ట్ ఫోన్లు!

ప్రకృతి విపత్తులు ఎప్పుడు, ఏ రూపంలో వస్తాయో ఎవ్వరం ఊహించలేము. ముఖ్యంగా భూకంపాలు, సునామీ లాంటి ప్రకృతి విపత్తులు క్షణాల వ్యవధిలోనే పెను విధ్వంసాన్ని సృష్టిస్తాయి. అయితే, సాంకేతికత సరిగ్గా పనిచేస్తే.. కొన్ని క్షణాల ముందస్తు సమాచారమే వేలాది మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఆ మాటలను వెనెజువెలాలో జరిగిన భూకంప సంఘటన నిరూపించింది.

2

## సికింద్రాబాద్‌లో అగ్నిప్రమాదం..

హైదరాబాద్,

సికింద్రాబాద్‌లో గురువారం అగ్ని ప్రమాదం సంభవించింది. స్వప్నలోక్ కాంప్లెక్స్ పక్కన ఉన్న సూర్య కిరణ్ బిల్డింగ్ మొదటి అంతస్తులో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భవనం నుంచి పొగ, మంటలు ఎగసిపడటంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్నిప్రమాదం కారణంగా భవనంలోని పలు అంతస్తులు పొగతో నిండిపోయాయి. భవనంలో ఉన్న వారిని సురక్షితంగా బయటకు తరలించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గతంలో స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో భవనంలో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.



## రైతులెవరూ భయపడొద్దు.. అందరికీ యూరియా అందిస్తాం



2

జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు(గురువారం) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని చెప్పుకొచ్చారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రైతుభరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు.

2



## నకిలీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సర్టిఫికెట్ల స్కామ్ గుట్టును రట్టు చేసిన పోలీసులు

## అక్కసుతోనే అడ్డగోలు మాటలు.. కేటీఆర్, హరీశ్‌పై మహేష్ ఆగ్రహం



2

తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదన్నారు.

## హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్ ఎగిరెగిరిపడుతున్నారు .. కేటీఆర్ సెటైర్లు

2



## ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలి: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

2



# ప్రైవేట్ కాలేజీలకు తెలంగాణ హైకోర్టులో స్వల్ప ఊరట

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ హైకోర్టులో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలకు స్వల్ప ఊరట దక్కింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయవద్దని ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 9లోని కొన్ని మార్గదర్శకాలపై స్టే విధించింది. వచ్చే మంగళవారం వరకు స్టే విధిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలను సంధించింది. మీరు బకాయిలు చెల్లించరు, విద్యార్థుల నుంచి కళాశాలలను ఫీజులు వసూలు చేయవద్దంటే వారు ఎలా నడుపుతారని కోర్టు ప్రశ్నించింది. అలానే ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎంత బడ్జెట్ కేటాయించారని అడిగింది. బడ్జెట్ సెషన్ కూడా అయిపోయినట్టు ఉందని, ఇంకా బకాయిలు ఎందుకు రిలీజ్ చేయలేదని ప్రభుత్వాని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. పెండింగ్ బకాయిలు ఎప్పటి లోగా చెల్లిస్తారో తెలపాలని పేర్కొంది. ఈ ఏడాది ఆగస్టు15 లోపు బకాయిలు అన్ని క్లియర్ అవుతాయన్న ప్రభుత్వ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలియజేశారు. ఆగస్టు 15 లోపు బకాయిలు క్లియర్ అయితే ఆరోజే మా పిటిషన్లను వెనక్కి తీసుకుంటామని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు కోర్టుకు తెలిపాయి. మరోవైపు విద్యార్థులు కూడా ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. ప్రభుత్వానికి, కాలేజ్ యాజమాన్యాలకు మధ్య విద్యార్థులు నలిగిపోతున్నారని వారి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ బకాయిల ద్వారా 2,3,4 ఇయర్ స్టూడెంట్స్ నష్టపోకుండా చూడాలని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ ఏడాది కాలేజీల్లో చేరుతున్న విద్యార్థులకే ఇది వర్తించేలా చూడాలని వారి తరఫు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. హైకోర్టు తదుపరి విచారణను మంగళవారానికి(జూన్ 30) వాయిదా వేసింది.

# వెనెజువెలా భూకంపాన్ని ముందే హెచ్చరించిన స్మార్ట్ ఫోన్లు!

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ప్రకృతి విపత్తులు ఎప్పుడు, ఏ రూపంలో వస్తాయో ఎవ్వరం ఊహించలేము. ముఖ్యంగా భూకంపాలు, సునామీ లాంటి ప్రకృతి విపత్తులు క్షణాల వ్యవధిలోనే పెను విధ్వంసాన్ని సృష్టిస్తాయి. అయితే, సాంకేతికత సరిగ్గా పనిచేస్తే.. కొన్ని క్షణాల ముందస్తు సమాచారమే వేలాది మంది ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఆ మాటలను వెనెజువెలాలో జరిగిన భూకంప సంఘటన నిరూపించింది. ఈ పెను భూకంపం సంభవించడానికి కొన్ని సెకన్ల ముందే గూగుల్ పలు ఆండ్రాయిడ్ మొబైల్స్ అలర్ట్ పంపినట్లు తాజాగా తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన స్క్రీన్ షాట్లను నెటిజన్లు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. 'భూకంపం వస్తోంది.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి' అంటూ గూగుల్ పంపిన అలర్ట్ మెసేజ్ చూసి ప్రజలు వెంటనే అప్రమత్తమయ్యారు. తీవ్రమైన ప్రకంపనలు మొదలయ్యేలోపే సురక్షిత ప్రాంతాలకు చేరుకోగలిగారు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఈ అలర్ట్ వచ్చినట్లు సమాచారం.

**గూగుల్ భూకంపాన్ని ఎలా పసిగట్టిందంటే..**

గూగుల్ సంస్థ భూకంపం వస్తుందని ముందుగా జోస్యం చెప్పలేదు. కేవలం భూమి పొరల్లో మొదలైన తొలి ప్రకంపనల సంకేతాలను అత్యంత వేగంగా గుర్తించి.. ఆ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేసింది. గూగుల్ రూపొందించిన 'ఆండ్రాయిడ్ ఎర్త్క్వేక్ అలర్ట్స్ సిస్టమ్' (గూఅనతీశీఱస ఝఖతీ్ట్రనఋఖనెవ ఝాశ్రీవతీం ాఎర్వఎ) ద్వారా ఇది సాధ్యమైంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న స్మార్ట్‌ఫోన్లలో 'మోషన్ సెన్సార్లు' (యాక్సిలెరోమీటర్లు) ఉంటాయి. భూమిలో వచ్చే అతి సూక్ష్మమైన కదలికలను కూడా ఇవి గుర్తిస్తాయి. ఒకే ప్రాంతంలో వేలాది ఫోన్లు ఇలాంటి కదలికలను ఒకేసారి నమోదు చేసినప్పుడు, గూగుల్ క్లౌడ్ నెట్‌వర్క్ దానిని భూకంపంగా గుర్తించి, వెంటనే ఆ ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు పంపుతుంది.

**రెండు రకాల అలర్ట్‌లు..**

భూకంప తీవ్రతను అంచనా వేసినదాని బట్టి.. స్మార్ట్ ఫోన్లు రెండు రకాల హెచ్చరికలు ఇస్తుంటాయి. ఒకటి 'బి అవేర్ అలర్ట్'. ఇది తక్కువ తీవ్రతతో ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నప్పుడు ఇచ్చే సంకేతం. ఇక రెండోది 'టేక్ యాక్షన్ అలర్ట్'. మధ్యస్త, తీవ్ర స్థాయి భూకంపాల సమయంలో దీనిని జారీ చేస్తుంటుంది. దీన్ని టచ్ చేయగా.. భూకంపం వచ్చే అవకాశం ఉన్న పరిధిని చూపిస్తుంది. దీంతో పాటు విపత్తు సమయంలో సురక్షితంగా ఎలా బయటపడాలో తెలిపే కొన్ని సూచనలు, సలహాలు ఇస్తుంది. ప్రతి ఒక్కరి చేతిలో ఉండే స్మార్ట్‌ఫోన్‌లు ప్రస్తుతం విపత్తుల వేళ రక్షణ కవచాలుగా మారుతున్నాయి. వెనెజువెలా ప్రజలకు ఫోన్లు పంపిన ఆ కొన్ని సెకన్ల ముందస్తు హెచ్చరికే భారీ ప్రాణ నష్టం జరగకుండా నివారించిందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వాలు, టెక్నాలజీ సంస్థలు కలిసి పనిచేస్తే భవిష్యత్తులో విపత్తుల ద్వారా జరిగే నష్టాన్ని భారీగా తగ్గించవచ్చని ఈ ఘటన స్పష్టం చేస్తోంది.

# రైతులెవరూ భయపడొద్దు.. అందరికీ యూరియా అందిస్తాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు(గురువారం) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని చెప్పుకొచ్చారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు రైతుభరోసా కింద రూ.9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభగా రైతులే నామకరణం చేశారని తెలిపారు. భారత దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో పంటమార్పిడి విధానంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో పది వేల ఎకరాలను రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తున్నామని చెప్పారు. దేశంలో తెలంగాణలోనే అత్యధిక ఆయిల్ ఫాం సాగు జరుగుతోందన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. ఏడు రకాల వరి అందుబాటులో ఉందని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా ఉంచుతున్నారని... నిల్వ చేసి అధిక ధరలకు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ కూడా భయపడవద్దని.. అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని.. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. యూరియా కోసం తెచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని ప్రధాని మోదీ కూడా ప్రశంసించే పరిస్థితి ఉందన్నారు. రైతాంగం పాడి పంటపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అత్యధికంగా పురుగుల మందులు వాడుతున్నారని ఇక్కడి పంటలను విదేశాలు రిజెక్ట్ చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం కష్టంలో ఉందని, నిధుల కొరత ఉందని అయినా రైతాంగానికి అండగా ఉండాలని అప్పుచేసి మరీ రైతుభరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 28న రైతు ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 28, 29 రెండు రోజుల పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంటారన్నారు. 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ చరిత్రలో నిలిచిపోతుంది

పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉంది

మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం

కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు..

చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుంది

తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని

రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారం..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఇంటర్నెట్ డెస్క్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. ఈరోజు(గురువారం) తుంగభద్ర డ్యాం కొత్త స్పీల్ వే గేట్లు ప్రారంభించారు. కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు.

**కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు..**

మనందరి కష్టాలు, సమస్యలు తెలిసిన నాయకుడు చంద్రబాబు అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపో వడంతో నీరు సముద్రం పాలవుతోందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. =ఋా కింద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు. చరిత్రలో ఈరోజు సువర్ణ అక్షరాలతో



నిలిచిపోతుందని తెలిపారు. తమకు పంచాయితీలు వద్దని.. పరిష్కారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారం..

రాయలసీమ, తెలంగాణలోని లక్షలాదిమంది రైతుల సమస్యకు తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పరిష్కారామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. నీటి సమస్యను పరిష్కరించకపోవడంతోనే పాలమూరు వాసులు వలసలు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. నీటి సమస్యలు ఓ కొలిక్కి వచ్చాయని.. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించామని తెలిపారు. తుంగభద్రలో పూడికతీతకు సంబంధించిన వ్యవహారంపై కేంద్రమంత్రితో చర్చించామని అన్నారు. తుంగభద్ర నది ఒడ్డున జరిగిన చర్చలు అంతరాష్ట్ర జల వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపుతాయని తెలిపారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక నీటి సమస్యను సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పుకొచ్చారు. ఆయన ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తారనే నమ్మకం తమకు ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**6 నెలల్లో 33 గేట్ల పునరుద్ధరించాం: సీఎం చంద్రబాబు**

రాయలసీమలోని పలు ప్రాంతాలకు సాగునీరు.. మరికొన్ని ప్రాంతాలకు తాగునీరు అందిస్తున్న ప్రాజెక్టు తుంగభద్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో నదుల అనుసంధానం తన కలల ప్రాజెక్టు అని ఉద్ఘాటించారు. గంగా, గోదావరి, కావేరి నదుల అనుసంధానం జరగాలని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ 70 ఏళ్ల చరిత్ర ఉన్న ప్రాజెక్టు అని తెలిపారు. తుంగభద్ర తల్లికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా.. అందరూ రైతులకూ నమస్కారాలు అంటూ సీఎం చంద్రబాబు కన్నడలో ప్రసంగించారు. ప్రాజెక్టు నిర్వహణ బాగుంటేనే భవిష్యత్తు తరాలకు మేలు జరుగుతోందని చెప్పారు. 6 నెలల్లో తుంగభద్ర ప్రాజెక్టు 33 గేట్ల పునరుద్ధరించామని వివరించారు. తమిళనాడుకు నీళ్లు ఇవ్వాలని 1983లో నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నీటి సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఇవాళ ముగ్గురు సీఎంలు కలవడం చరిత్రాత్మకమని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో వల్ల కొన్ని ప్రాంతాల్లో కరవు సమస్య ఉందని తెలిపారు. నీరు ఉంటేనే చరిత్ర, నాగరికత అని.. ప్రాజెక్టులు ఆధునిక దేవాలయాలని సీఎం చంద్రబాబు అభివర్ణించారు.

**ముగ్గురం సీఎంలు కలిసి చరిత్ర సృష్టిస్తాం: డీకే శివకుమార్**

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో చరిత్రాత్మక తీర్మానం చేశామని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. మూడు రాష్ట్రాల రైతుల కోసం తీసుకున్న నిర్ణయం ఓ చరిత్ర అని తెలిపారు. చంద్రబాబు, రేవంత్‌రెడ్డి, తాను చరిత్ర సృష్టిస్తామని చెప్పారు. అందరం కలిసి సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. మూడు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు.

# అక్కసుతోనే అడ్డగోలు మాటలు.. కేటీఆర్, హరీశ్‌పై మహేష్ ఆగ్రహం

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇందిరాగాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీలు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

# నకిలీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సర్టిఫికెట్ల స్కామ్ గుట్టును రట్టు చేసిన పోలీసులు

హైదరాబాద్,

నకిలీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సర్టిఫికెట్ల స్కామ్ గుట్టును అల్వాల్ పోలీసులు రట్టు చేశారు. అందుకు సంబంధించి ముగ్గురు నిందితులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు వివరాలను మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ వెల్లడించారు. పుష్పలత (ఏూ2), విశాల్ (ఏూ3), జిరాక్స్ సెంటర్ యజమాని మహేందర్ సింగ్ (ఏూ6)లను అరెస్ట్ చేసినట్లు వివరించారు. వారి వద్ద నుంచి 79 నకిలీ డబుల్ బెడ్ రూమ్ పత్రాలతోపాటు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని.. వాటిని సీజ్ చేశామన్నారు. దాదాపు 100 మంది పేదల వద్ద రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వీరు నగదు వసూలు చేసినట్లు వివరించారు.



తాను జీహెచ్ఎంసీలో సీనియర్ అధికారిని అని పేదలను పుష్పలత నమ్మించి.. ఈ మోసానికి తెర తీసిందని పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఏూ1 జయరాజ్ గంగాధరన్ మృతి చెందారని చెప్పారు. ఈ కేసులో నిషా రాజ్ (ఏూ4), చింటూ రాజ్ (ఏూ5) పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. తిరుమలగిరి రాధాస్వామి జిరాక్స్ సెంటర్‌లోనే ఈ నకిలీ సర్టిఫికెట్ల డిజైన్, ప్రింటింగ్ జరిగిందని వివరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో డబ్బులు అడిగే దళారులను నమ్మ వద్దని లబ్ధిదారులకు మల్కాజిగిరి డీసీపీ సీహెచ్ శ్రీధర్ సూచించారు.

# హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్ ఎగిరెగిరిపడుతున్నారు.. కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖ=) ఆరోపించారు. పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులు రూ.2.80లక్షల కోట్లు మాత్రమేనని చెప్పుకొచ్చారు. ఈరోజు(గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. అప్పు చేసి కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని వివరించారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలనలో రియల్ ఎస్టేట్ ఆగమైందని ఆరోపించారు. ఒకప్పుడు రూ.కోట్లు పలికిన భూముల ధరలు ఎందుకు పడిపోయాయని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకుని రేవంత్ ఎగిరెగిరిపడుతున్నారని సెటైర్లు వేశారు. మూడుసార్లు రైతుబంధు ఎగ్గొట్టిన రేవంత్‌ను ఏమనాలి? అని ప్రశ్నించారు. రైతులకు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి.. 72పైసలు కూడా తీసుకురాలేదని మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా చేశారు.

# ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలి: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,

అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ నేతలకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు(గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 36 వేలకు పైగా పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఇప్పటికే అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్ఏలను నియమించామని తెలిపారు. ఎస్.ఐ.ఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. బిహార్‌లో 76 లక్షల ఓట్లు, పశ్చిమ బెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని.. ఆ రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేరళలో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుగానే అలర్ట్ కావడంతో కాపాడుకోగలిగామని ఎంపీ వెల్లడించారు. ఇప్పుడు తెలంగాణలోనూ అదే జరగబోతోందన్నారు. నెల రోజుల పాటు జరిగే ా×= ప్రక్రియలో బీఎల్‌వోలు మూడు సార్లు ఇంటికి వచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. తెలంగాణలో ఇప్పటికే 1 కోటి 2 లక్షల ఓట్లను అన్‌మ్యాప్ చేశారని.. అంటే దాదాపు 33 శాతం ఓట్లు అన్‌మ్యాప్ అయ్యాయని తెలిపారు. బీఎల్‌వోలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లు కూడా తొలగిపోయే అవకాశం ఉందన్నారు. 2002 ఓటర్ లిస్ట్, 2025 ఓటర్ లిస్ట్, అన్‌మ్యాప్ ఓటర్ లిస్ట్‌ను దగ్గర పెట్టుకుని పరిశీలించాలని సూచించారు. ా×= ప్రక్రియను కాంగ్రెస్ క్యాడర్ అధిగమించాలని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, కాంగ్రెస్ నేతలు అంతా ా×= ప్రక్రియను పరిశీలించాలన్నారు. రెండు చోట్ల ఓటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. నెల రోజుల పాటు బీఎల్‌వోలు బూత్‌ను విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ప్రతి పది బూత్‌లకు ఒక సూపర్‌వైజర్‌ను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక సూపర్‌వైజర్‌ను పెడుతున్నామన్నారు. బీఎల్‌వోలతో నాయకులు నిరంతరం టచ్‌లో ఉండి.. ా×= జరిగే విధానాన్ని పరిశీలించాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.

అరుణ్ సమాచారం

# అవనిగడ్డలో లోకేశ్ పర్యటన

ఘనంగా స్వాగతించిన స్థానిక నేతలు

మోపిదేవిలో ప్రత్యేక పూజలు

కొక్కిలిగడ్డ జడ్పీ పాఠశాల నూతన భవనానికి ప్రారంభం

**మచిలీపట్టణం,**

అవనిగడ్డ నియోజకవర్గంలో మంత్రి నారా లోకేశ్ పర్యటించారు. కొక్కిలిగడ్డ నుంచి మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి.. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకునే ముందు గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. 'బాగున్నారా' అంటూ కరచాలనం చేశారు. 'లోకేశ్ అన్నా' అంటూ ప్రేమతో మంత్రిని స్థానిక ప్రజానీకం పలకరించింది. అనంతరం, వేద ఆశీర్వచనాలతో లోకేశ్‌కు దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి.. స్వామివారి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ఫొటో, లడ్డూ ప్రసాదాన్ని అందించి లోకేశ్‌ను అధికారులు సత్కరించారు. లోకేశ్ వెంట ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత దర్శించుకున్నారు. అనంతరం మోపిదేవిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో టీడీపీ కార్యకర్తలు, నేతల సమన్వయ సమావేశంలో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. పెదప్రోలులో మంత్రికి మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మోపిదేవి మండలంలో ఆధునీకరించిన కొక్కిలిగడ్డ జడ్పీ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో గ్రామస్తులకు మంత్రి అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ అశోక్ బాబు పాల్గొన్నారు. లోకేశ్ పర్యటన సందర్భంగా పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ప్రతిఒక్కరికీ అభివాదం చేస్తూ మంత్రి ముందుకు సాగారు.

# సాయికృష్ణ అదృశ్యం కేసులో సిబిఐ విచారణ

హైకోర్టులో పిల్ దాఖలు...సిట్ దర్యాప్తుపై ప్రభుత్వ వివరణ

విచారణ జూలై 6కు వాయిదా వేసిన కోర్టు

**అమరావతి,**

విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ కేసు ఆంధ్రప్రదేశ్ రాజకీయ, పోలీస్ వర్గాల్లో సంచలనంగా మారింది. దర్యాప్తులో అసలు న ఇజాలు వెలికి రావడం లేదు. అసలు సాయికృష్ణ ఏమయ్యాడనే దానికి సమాధానం దొరకడం లేదు. ఈ కేసు విచారణను కేంద్ర దర్యాప్తు సంస్థకి అప్పగించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసు విచారణ సందర్భంగా ఏపీ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టుకు దర్యాప్తు పురోగతిని వివరించారు. ఈ కేసు సమగ్ర దర్యాప్తు కోసం ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఏజీ ధర్మాసనానికి తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు పారదర్శకంగా, సక్రమంగా సాగేందుకు ప్రభుత్వం అన్నిరకాల కఠిన చర్యలు తీసుకుందని ఏజీ వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కృష్ణలంక సీఐ నాగరాజును ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారని, బుధవారం ఆయనను కోర్టు ముందు హాజరుపరుస్తామని ఏజీ హైకోర్టుకు స్పష్టం చేశారు. అడ్వొకేట్ జనరల్ వాదనలు విన్న న్యాయస్థానం.. సిట్ దర్యాప్తు ఎలా సాగుతుందో, నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో, ఏం చేస్తారో వేచి చూద్దామని వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను జులై 6వ తేదీకి వాయిదా వేసింది. సిట్ విచారణలో సీఐ నాగరాజు నోరు విప్పని నేపథ్యంలో, ఆయన అరెస్ట్ కావడం, కోర్టు ముందు హాజరు పరుస్తుండటంతో ఈ కేసులో మరిన్ని సంచలన నిజాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

# సాయికృష్ణది కస్టోడియల్ డెత్

డెడ్‌బాడీని మాయం చేసేశారు

వారెంట్ ఉన్నా కోర్టులో హాజరు పర్చలేదు

సస్పెండయిన సిఐ నాగరాజ్ కనుసన్నల్లోనే హత్య

సాయికృష్ణ కేసులో కోర్టుకు సిట్ రిమాండ్ రిపోర్ట్

**విజయవాడ,**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసు మిస్టరీకి అధికారికంగా తెరపడింది. ఈ కేసులో అరెస్టయిన సీఐ నాగరాజును రిమాండ్ రిపోర్ట్‌తో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సాయికృష్ణది సాధారణ మిస్సింగ్ కేసు కాదని, అది కస్టడీయల్ డెత్ కేసుగా పేర్కొంటూ దర్యాప్తు బృందం కోర్టుకు నివేదిక సమర్పించింది. బుధవారం విజయవాడ 2వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు నిందితుడు సీఐ నాగరాజును హాజరుపరిచిన సిట్ అధికారులు.. దర్యాప్తులో వెలుగుచూసిన పలు కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాయికృష్ణది కస్టోడియల్ డెత్ అని, అతడి డెడ్‌బాడీని మాయం చేశారని సిట్ తన రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక విషయాలను వెల్లడించింది. నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నా కోర్టులో హాజరుపర్చలేదని సిట్ వెల్లడించింది. గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వాస్పత్రిలో సీఐ నాగరాజుకు వైద్య పరీక్షలు పూర్తికావడంతో 2వ ఏజేఎస్ కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టుకు సిట్.. రిమాండ్ రిపోర్టును సమర్పించింది. సాయికృష్ణను నాన్ బెయిలబుల్ వారెంట్‌లో తీసుకువచ్చి మాయం చేశారు. మే 5 నుంచి జూన్ 19 మధ్య కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టాం. 17 మంది సాక్షులను విచారణ చేశాం. ఫోరెన్సిక్ బృందం సాయంతో సీసీ కెమెరా ఫీడు స్వాధీనం చేసుకున్నాం. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో హిమజ అనే స్టేషన్ సిబ్బందిని విచారించాం. కృష్ణలంక పోలీస్టేషన్‌లో సీసీఫుటేజీ డేటా సిస్టమ్‌లో లేదు. సాయికృష్ణ మృతదేహాన్ని పోలీస్ స్టేషన్‌లోనే చూసినట్లు ఎస్ఐ వాంగ్మూలం ఇచ్చారు. మే5 నుంచి మే8 మధ్య సాయికృష్ణని కృష్ణలంక పీఎస్‌లో చూసినట్టు ఎస్ఐ వాగ్మూలం ఇచ్చారు' అని రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. సాక్షాలను నాశనం చేయడానికి , పోలీసు కస్టడీలో లేకుండా పోవడానికి సీఐ నాగరాజే కారణం. సీసీపుటేజ్ డేటా 1-5-26 నుంచి 1-6-26 వరుకు డీవీఆర్‌లో లేకుండా చేశారు. ఫోరెన్సిక్ బృందానికి పరీక్ష కోసం డీవీఆర్‌లను పంపించాం. సాయికృష్ణ మరణించాడని తెలిసినా కూడా కృష్ణలంక పోలీస్ సిబ్బంది ఆ సమాచారం మెజిస్ట్రేట్‌కు చేరవేయలేదు. సాయికృష్ణ మరణించాడని అతని తల్లి స్టేషన్‌కు వెళితే సీఐ నాగరాజు దూషించాడు. హైకోర్టులో సాయికృష్ణ తల్లి హెబియస్ కార్పస్ వేసినా కోర్ట్ ముందు వాస్తవాలను వెల్లడించలేదు. హైకోర్ట్ ముందు నిజాలు దాచారు , కోర్ట్‌ను తప్పుదోవ పట్టించారు. ఈ పరిణామాలన్నీ గమనించాక సైంటిఫిక్ ఎవిడెన్స్ చెరిపివేయడం ద్వారా సాయికృష్ణను హత్య చేశాడని గుర్తించాం. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో ఆధారాలు పూర్తిగా ధ్వంసం చేశారు. అన్ని అంశాలు తెలుసుకోవాలంటే నిందుతుడైన నాగరాజును విచారించాల్సి ఉంది. జూన్ 2 కంటే ముందే సాయికృష్ణ మరణించాడని మేము విశ్వస్తున్నాం. కస్టడీలో ఉండగా గాయాలపాలై మరణించాడని అన్ని ఆధారాలు స్పష్టంగా చెబుతున్నాయి' అంటూ రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ వెల్లడించింది. చివరకు సాయికృష్ణను కస్టోడియల్ డెత్ చేశారని సిట్ నిర్ధారించింది. సిట్ తరఫున వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది ప్రకారం.. గత నెల 8న మార్కాపురంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాదె సాయికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. అతడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ ఉన్నప్పటికీ, చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరచలేదని తెలిపారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని పేర్కొన్నారు. దర్యాప్తులో సాయికృష్ణ పోలీసుల అదుపులో ఉండగానే మృతి చెందినట్లు ఆధారాలు లభించాయని సిట్ కోర్టుకు వెల్లడించినట్లు తెలుస్తోంది. అంతేకాక, మరణం అనంతరం అతడి మృతదేహాన్ని కూడా మాయం చేసినట్లు అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేసు తీవ్రత మరింత పెరిగింది. అయితే సాయికృష్ణ మృతదేహాన్ని మాయం చేశారన్న ఆరోపణలకు ఆధారాలేమిటని న్యాయమూర్తి ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి స్పందించిన దర్యాప్తు వర్గాలు.. కేసుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను ఉద్దేశపూర్వకంగా తొలగించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, తన కుమారుడు కనిపించడం లేదంటూ సాయికృష్ణ తల్లి ఇప్పటికే హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు.

# పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో సరికొత్త అధ్యాయం

జొన్నగిరిలో బంగారంగని ప్రాజెక్టుకు శ్రీకారం

ప్రైవేట్ రంగంలో బంగారం గనుల తవ్వకం ప్రారంభం


తొలి ఏడాదిలో 400 కిలోల బంగారం ఉత్పత్తి లక్ష్యం

సుమారు 700మందికి ఉద్యోగావకాశాలు

రాయలసీమ అభివృద్ధికి కీలకమని ప్రకటించిన చంద్రబాబు

**కర్నూలు,**

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, ఆర్థిక రంగాల్లో సరికొత్త అధ్యాయం మొదలైంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో బంగారంగని ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ప్రారంభించారు. అనంతరం రెండో యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్ తదితరులు పాల్గొన్నారు. జొన్నగిరి ప్రాజెక్టుకు జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దక్కన్ గోల్డ్‌మైన్స్ లిమిటెడ్ సంస్థలు ఇప్పటి వరకు రూ.405 కోట్లు వెచ్చించాయి. ప్రయోగాత్మకంగా చేసిన ఉత్పత్తి పక్రియ విజయవంతం కావడంతో వాణిజ్యపరంగా బంగారం ఉత్పత్తి చేసే పక్రియను సీఎం ప్రారంభించారు. ప్రైవేటు రంగంలో బంగారం గనుల తవ్వకం, ఉత్పత్తి చేసే పక్రియ ప్రారంభం కావడం దేశంలోనే ఇది మొట్టమొదటిసారి. ప్రపంచంలో బంగారం గనులు,



ఉత్పత్తి కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో ఒకటిగా జొన్నగిరికి అంతర్జాతీయ గుర్తింపు లభించనుంది. ఏటా రెండు టన్నుల బంగారాన్ని ఉత్పత్తి చేసేలా జియోమైసూర్ సంస్థ ప్రణాళికలు రచించింది. ఇక్కడ 700 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఉత్పత్తి చేసిన బంగారం విలువపై నాలుగుశాతం రాయల్టీ లభించనుంది. తొలి ఏడాది 400 కేజీల బంగారాన్ని ఉత్పత్తి చేయనున్న నేపథ్యంలో సుమారు రూ.57 కోట్లు రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుంది. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు కర్నూల్ జిల్లాలో ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ ఏపీ ఆర్థికాభివృద్ధిని పరుగులు పెట్టించడంలో అత్యంత కీలక పాత్ర పోషించనుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మైనింగ్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు, స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఏపీలో పారిశ్రామిక వృద్ధికి, మైనింగ్ రంగానికి ఈ ప్రాజెక్ట్ ఒక కొత్త దిక్సూచిగా మారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనుంది. జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి గేమ్ ఛేంజర్‌గా మారబోతోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పెట్టుబడులు, ఉత్పత్తి లక్ష్యాలు, ప్రత్యేకతల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఏడాదికి 400 కేజీల బంగారు ఉత్పత్తితో మైనింగ్ ప్రారంభం కానుంది. తదుపరి కాలంలో దీనిని ఏడాదికి 900 కేజీలకు పెంచుతారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలోకి వచ్చాక ఏడాదికి ఏకంగా 2 టన్నుల బంగారం ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానికులకు కేవలం ఉపాధి కల్పించడమే కాకుండా, వారిని నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దుతున్నారు. మైనింగ్ జరిగే ప్రాంతంలో వాడే అత్యంత భారీ వాహనాలను సురక్షితంగా నడిపేందుకు వీలుగా 'సిమ్యులేటర్ యంత్రాల' సహాయంతో స్థానిక మహిళలకు, యువతకు శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణా కేంద్రాన్ని సీఎం చంద్రబాబు స్వయంగా సందర్శించి, అభినందించారు. అనంతరం సీఎం చంద్రబాబు జెండా ఊపి ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ వాహనాలను ప్రారంభించారు.

# చంద్రబాబు జేబు సంస్థగా పోలీస్ వ్యవస్థ

సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు

పోలీసుల తీరుకు నిరసనగా వచ్చేనెల 29న పాదయాత్ర

మీడియా సమావేశంలో అంబటి రాంబాబు

**గుంటూరు**

ఏపీలో పోలీసు వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన ఆరోపణలు చేశారు. సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు. ఏ తప్పు చేయకపోయినా తనను అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. 18 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉంచారు. వచ్చే నెల 29న వినతి పాదయాత్ర చేస్తా అని అంబటి ప్రకటించారు. అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ..'కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఒత్తిడితోనే నాపై



కేసులు నమోదు చేశారు. నా ఇంటిపై దాడి చేయడమే కాకుండా నాపై అక్రమంగా రెండు కేసులు పెట్టారు. నన్ను జైలులో ఉంచారు. రెండు కేసుల్లో ఏడేళ్ళ లోపు శిక్ష పడే సెక్షన్లే పెట్టారు. ఈ కేసులో ఇద్దరు సీఐలు, ఒక ఎస్ఐకి హైకోర్టు.. కోర్టు ధిక్కరణ కింద నోటీసులు ఇచ్చింది. వంశీధర్ అనే సీఐ, మధు అనే ఎస్ఐ ఇల్లీగల్‌గా నన్ను లోపలేశారు. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకి హైకోర్టు నోటీస్ ఇచ్చింది. ఈ ముగ్గురు పోలీసులను కేంద్ర మంత్రి పెమ్మసాని పురిగొల్పి నన్ను అరెస్ట్ చేయించారు. డీజీపీ, ఐజీ, ఎస్పీ, డిఎస్పీలకు చెబుతున్నాను. నా ఇంటిపై దాడి చేసిన వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అందుకే వచ్చే నెల 29వ తేదీన వినతి పాదయాత్ర చేస్తున్నాను. పోలీస్ వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా కొనసాగుతుంది. సాయికృష్ణ అంశంపై మేము పోరాడటానికి కారణం వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయనే. కృష్ణలంక పోలీస్ స్టేషన్లో ఏడాది సీసీటీవీ ఫుటేజ్ మాయం చేశారు. ఏడాది నుండి పీఎస్‌లో నేరాలు జరుగుతున్నాయి. ఐజీ రవి ప్రకాష్ ఆధ్వర్యంలోనే సాక్ష్యాధారాలు మాయం చేశారు. సీఐ నాగరాజుతో బేరసారలాడారు. ఏ పోలీస్ పేరు చెప్పవద్దని సీఐ నాగరాజును బతిమలాడారు. ఏ తప్పు చేయకపోయినా నన్ను అరెస్టు చేసి జైలులో వేశారు. కానీ, సీఐ నాగరాజును లాకప్‌లో ఎందుకు వేయలేదు?. పోలీసులు ప్రజలను కాపాడలేరు. సీఎం, హోంమంత్రి విఫలమయ్యారు. పవన్ కల్యాణ్.. నాగరాజును జిందాబాద్ అంటారేంటి ఆయనకు సిగ్గు అనిపించడం లేదా?. పవన్ కల్యాణ్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# గట్టు లక్ష్మీనరసింహస్వామి సేవలో జగన్

**పులివెందుల,**

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పులివెందుల పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా వైఎస్ జగన్.. వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్.. గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకోగానే అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. కలశ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే, ఆలయంలో స్వామివారికి నిర్వహిస్తున్న సుదర్శన హోమంలోనూ పాల్గొన్నారు. ఆలయ కార్యక్రమం అనంతరం సమీపంలోని బండలాగుడు మైదానానికి చేరుకుని రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను, నిర్వాహకులను అభినందించనున్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు ఓబుళరెడ్డి శ్రీరామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.

# వరుస తనిఖీలు చేసినా కానరాని మార్పులు

రెస్టారెంట్లలో అదే అపరిశుభ్రత..

ఫ్రీజర్లలో కాలం చెల్లిన పదార్థాలు

కంచి కేఫ్, కోడికూర చిట్టిగారెకు నోటీసులు

**హైదరాబాద్,**

హైదరాబాద్ పరిధిలోని రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న రెండు ప్రముఖ రెస్టారెంట్లలో నిబంధనల ఉల్లంఘనలను, తీవ్రమైన లోపాలను గుర్తించి నోటీసులు జారీ చేశారు. పుప్పాలగూడలోని కంచి కేఫ్‌లో నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. కిచెన్, స్టోర్ రూమ్ మధ్య ఓపెన్ డస్ట్‌బిన్లు ఉండటంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వస్తూ, ఈగలు ముసురుతున్నాయి. స్టోర్ రూమ్ సీలింగ్‌పై దుమ్ము పేరుకుపోగా.. గ్రైండింగ్, కూరగాయలు కట్ చేసే ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండి అపరిశుభ్రంగా మారింది. అంతేకాకుండా, వంటకు ఉపయోగించే కాలీఫ్లవర్‌పై ఫంగస్ పెరిగినట్లు అధికారులు గుర్తించారు. డ్రెయిన్ల వద్ద దుర్వాసన రావడం, ఫ్రిజ్‌లలో నిల్వ చేసిన పిండిపై ఎలాంటి లేబులింగ్ లేకపోవడం గమనించారు. వంటగది, స్టోర్ రూమ్‌లలో ఈగలు, బొద్దింకలు తిరుగుతుండటంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటికి తోడు మెడికల్ ఫిట్‌నెస్, పెస్ట్ కంట్రోల్, వాటర్ టెస్టింగ్, ప్యాకేజింగ్ మెటీరియల్ టెస్టింగ్‌కు సంబంధించిన ఎలాంటి రికార్డులు రెస్టారెంట్ యాజమాన్యం వద్ద అందుబాటులో లేవు. దీంతో ఫుడ్ లేబులింగ్, హౌస్‌కీపింగ్ వెంటనే మెరుగుపరచాలని ఆదేశిస్తూ అధికారులు నోటీసులు ఇచ్చారు. నల్లగండ్లలోని కోడికూర చిట్టిగారే రెస్టారెంట్‌లోనూ తనిఖీలు కొనసాగాయి. ఇక్కడ నిల్వ ఉంచిన చికెన్, డెజర్ట్స్‌పై ఎలాంటి లేబుల్స్ లేవని అధికారులు గుర్తించారు. ఆ లేబుల్స్ లేని ఆహార పదార్థాలను అక్కడికక్కడే పారవేయించారు. గ్రైండింగ్ ఏరియా సీలింగ్‌పై దుమ్ము పేరుకుపోవడంతో పాటు కిచెన్ సీలింగ్ అంతా పూర్తిగా జిడ్డుగా మారినట్లు కనుగొన్నారు. ఆ జిడ్డును వెంటనే శుభ్రం చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ రెస్టారెంట్‌లోనూ ఉద్యోగుల మెడికల్ ఫిట్‌నెస్, ప్యాకేజింగ్ మెటీరియల్ టెస్టింగ్ రికార్డులు లేకపోవడంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు తీవ్రంగా పరిగణించి నోటీసులు జారీ చేశారు.

# ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి నివాసంలో ఏసీబీ సోదాలు

తెల్వారు జాము నుంచే పలుచోట్ల ఏక కాలంలో తనిఖీలు

**నిజామాబాద్,**

హైదరాబాద్ నగరంలో మరోసారి ఏసీబీ అధికారుల సోదాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి నివాసంలోనూ ఏసీబీ సోదాలు చేపట్టారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే సోదాలు కొనసాగాయి. ఆదాయానికి మించి అక్రమాస్తులు కలిగి ఉన్నారనే పక్కా సమాచారంతో మల్లారెడ్డి నివాసంతో పాటు ఆయన బంధువులు, సన్నిహితుల నివాసాల్లోనూ దాడులు చేపట్టారు. హైదరాబాద్, నిజామాబాద్‌లో మొత్తం పదిచోట్ల ఏకకాలంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మూడు సంవత్సరాల క్రితం ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా మల్లారెడ్డి విధుల్లో చేరారు. ఇటీవల ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు అయ్యింది. దీంతో తెల్లవారుజామునే ప్రత్యేక బృందాలు నిజామాబాద్ చేరుకుని.. అక్కడి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. ఆఫీసులో విధుల్లో ఉన్న ఉద్యోగులు, సిబ్బందిని కూడా విచారించారు. ప్రగతినగర్‌లో మల్లారెడ్డి అద్దెకు ఉంటున్న ఇంట్లో సోదాలు నిర్వహించారు. తనిఖీల్లో బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన పత్రాలు లభించినట్లు సమాచారం.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

## సంపాదకీయం...

# సుస్థిర పాలన ఆమడ దూరం

పదవిలో ఉన్నంతకాలం విలువలకు కట్టుబడి ఉన్నానంటూ బ్రిటన్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేస్తూ కీర్ స్టార్మర్ చేసిన వ్యాఖ్యలలో నిజాయితీ లేదని భావించలేం. కానీ, సుస్థిరమైన పాలన కోసం, పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ కోసం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దేశ ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైన ప్రధానుల జాబితాలో ఆయన కూడా చేరిపోయారన్నది మాత్రం కఠోర వాస్తవం. స్టార్మర్ రాజీనామాతో గత పదేళ్లలో తమ పదవులకు రాజీనామా చేసిన బ్రిటన్ ప్రధాన మంత్రుల సంఖ్య ఆరుకు పెరిగింది. పద్నాలుగేళ్ల కన్జర్వేటివ్ పార్టీ అధికారానికి తెరదించి, లేబర్ పార్టీకి ఘన విజయం చేకూర్చి పెట్టడంలో కీలకపాత్ర పోషించిన స్టార్మర్ రెండేళ్లకే పదవినుంచి దిగిపోతారని ఎవరూ ఊహించలేదు. కారణాలన్నట్లు స్టార్మర్ రాజీనామాకు కూడా కారణాలు కావలసినన్ని. అనుకోని వివాదాలు, ఊహించని పరిణామాలు ఆయన ప్రభుత్వాన్ని అతలాకుతలం చేశాయి.

ప్రధానిగా ప్రస్థానం ప్రారంభించిన అనతికాలంలోనే ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు బెడిసికొట్టాయి. దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను పట్టాలు ఎక్కించే క్రమంలో శీతాకాల ఇంధన భత్యంపై వేటు వేయడంతో దాదాపు పది మిలియన్ల మంది ఈ ప్రయోజనానికి దూరమయ్యారు. సంక్షేమ పథకాల అమలులో చేపట్టిన సంస్కరణలు కూడా ప్రజలలో అసంతృప్తికి దారితీశాయి. వీటన్నింటికీ తోడు ప్రభుత్వం ఏర్పడిన దాదాపు ఏడాదికే పన్ను ఎగవేత ఆరోపణలపై ఉప ప్రధాని పదవికి ఏంజెలా రేనెర్ రాజీనామా చేయడం స్టార్మర్ ప్రభుత్వానికి ఊహించని దెబ్బ. నైతిక విలువలతో కూడిన పాలన అందిస్తానని హామీ ఇచ్చిన స్టార్మర్‌కు ఈ పరిణామం తలవంపులు తెచ్చిపెట్టింది. తరవున అమెరికా రాయబారిగా నియమించిన పీటర్ మాండెల్సన్ వ్యవహారం ఆయనకు ఊహించని తలనొప్పులు తెచ్చిపెట్టింది. ప్రియమిత్రుడనే అభిమానంతో మాండెల్సన్‌కు ఆ పదవిని కట్టబెడితే అది తన పదవికే ఎసరు తెచ్చిపెడుతుందని అప్పట్లో స్టార్మర్ ఊహించి ఉండరు. బాలికలపై అత్యాచారాలకు పాల్పడటమే కాక, వారిని అనేకమంది ప్రముఖులకు ఎరగా వేసిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌కు మాండెల్సన్ సన్నిహితుడని తెలియడంతో స్టార్మర్ నాయకత్వ పటిమ, ఆయన నైతిక విలువలపై సందేహాలు మొదలయ్యాయి. చివరకు ఆయన ఎప్ స్టీన్ బాధితులకు క్షమాపణ చెప్పుకోవలసి వచ్చింది. ఈ ఉపద్రవాల పర్యవసానంగా స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘోర పరాజయం పాలు కావడం.. ఊహించినట్లే స్టార్మర్ మెడకే చుట్టుకుంది. దరిమిలా ఆయన ప్రజాదరణ సన్నగిల్లింది. అయితే, దేశీయంగా ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, అంతర్జాతీయ వ్యవహారాలలో స్టార్మర్ సాధించిన విజయాలు లేకపోలేదు.

# వెనిజువెలాను వణికించిన వరుస భూకంపాలు

## 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు

## నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు

## ప్రాథమిక సమచారం మేరకు 32 మంది మృతి

## దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు

## అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్

కారకాస్,

వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.2 కాగా, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. ఆ భూకంపాల ధాటికి భారీ బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. లా గౌరియా ప్రాంతం తీవ్రంగా ప్రభావానినికి గురైంది. అయితే ఆ భూకంపాల వల్ల 32 మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో బిల్డింగ్‌లు కూలాయని, వీలైనంత వరకు అందర్నీ రక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, లా గౌరియా రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందని అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించింది. మృతుల సంఖ్య లక్ష వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. వెనెజువెలాను బుధవారం నాడు వరుస భూకంపాలు 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూకంపాలు సంభవించి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. కరేబియన్ తీరంలోని మోరోన్ పట్టణానికి పశ్చిమాన 21 కిలోమీటర్ల దూరంలో 7.2 తీవ్రతతో మొదటి భూకంపం వచ్చింది. అదే పట్టణానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో క్షణాల వ్యవధిలోనే 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 10 వేల నుంచి లక్ష మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అలాగే వేల మంది ప్రజలు గాయపడి ఉండొచ్చని తెలిపింది. భూకంపాలతో అనేక భవనాలు నేలమట్టం కాగా, ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న అనేక వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. మొదటి భూకంపం వచ్చినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద భవనాలు కూలిపోవడం ప్రారంభమయ్యాయి. అనేక చిన్నచిన్న ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏం జరుగుతుందో గ్రహించి, ప్రాణరక్షణ కోసం ప్రజలు పరిగెత్తే లోపే అంతకంటే ఎక్కువ తీవ్రతతో రెండో భూకంపం వచ్చింది. దీంతో భారీ విధ్వంసం జరిగింది. కొన్ని భారీ భవనాలు కూలిపోగా, మరికొన్ని బిల్డింగులు ఊగిపోయాయి. కొన్ని ఇళ్ల పైకప్పులు కూలిపోగా, శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను కాపాడు కునేందుకు స్థానికులు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మరోవైపు వెనెజువెలాలోని సైమన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం పైకప్పు కూలిపోయింది. దీంతో విమానాశ్రయంలోని టెర్మినల్ మొత్తం దుమ్ముతో నిండిపోయింది. కొంతమంది ప్రయాణికులు తమ లగేజీ పట్టుకుని ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. మరికొంతమంది లోపలే ఓ ఫుడ్ కౌంటర్ వద్ద ఆశ్రయం పొందారు. మొత్తం దుమ్ముతో నిండిపోతున్నా ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని అక్కడే ఉండిపోయారు. తీరప్రాంత నగరమైన లా గువైరాకు సంబంధించిన మరో వీడియో వెలుగులోకి వచ్చింది. వరుస భూకంపాలతో కూలిపోయిన భవనాలు, గాలిలోని దుమ్ము, నిర్మానుష్యంగా మారిన రహదారులు ఆ వీడియోలో కనిపించాయి. వెనెజువెలా రాజధాని కారకాస్‌లోనూ భారీ విధ్వంసం జరిగింది. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. స్థానికులు ప్రాణభయంతో కేకలు వేసిన దృశ్యాలు ఆవేదన కలిగిస్తున్నాయి. మరో వీడియోలో ఓ వ్యక్తి తన పెంపుడు కుక్కల ప్రాణాలు కాపాడిన దృశ్యాలు కనిపించాయి. కూలిపోయిన తమ ఇంటి నుంచి అతి కష్టం మీద కుటుంబ సభ్యులను కాపాడుకున్నాడు బాధితుడు. ఆ తర్వాత తన రెండు కుక్కలనూ ప్రాణాలతో బయటకు తీసుకువచ్చాడు.ఇలాంటి అనేక వీడియోలు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కంటతడి పెట్టిస్తున్నాయి. మరోవైపు జంట భూకంపాల అనంతరం వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. బాధితులను ఆదుకునేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో కూడా ప్రజలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట





# ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి పంత్ రీఎంట్రీ!?

లక్నో సూపర్ జెయింట్స్ సారథ్య బాధ్యతలు కోల్పోయిన రిషభ్ పంత్ తిరిగి తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నోసూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కనబర్చిన సంగతి తెలిసిందే. 14 మ్యాచ్‌లకు 4 మాత్రమే గెలిచిన లక్నో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగుస్థానంలో నిలిచింది. ఈ సీజన్ ముగిసిన వెంటనే సారథ్య బాధ్యతల నుంచి రిషభ్ పంత్ తప్పుకున్నాడని, అతనే ఈ నిర్ణయం తీసుకున్నాడని లక్నో సూపర్ జెయింట్స్ ప్రకటించింది. లక్నో జట్టులో చేరిన తర్వాత రిషభ్ పంత్ వ్యక్తిగత ప్రదర్శన కూడా దెబ్బతిన్నది. లక్నో ఫ్రాంచైజీ వర్గాలు కూడా రిషభ్ పంత్ ఆట పట్ల అసంతృప్తిగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే రిషభ్ పంత్ తన పాత ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ వైపు చూస్తున్నాడని టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఇప్పటికే ఈ విషయంపై లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకాను వివరణ కోరామని, ఆయన ఇంకా స్పందించలేదని తమ కథనంలో రాసుకొచ్చింది.ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రిషభ్ పంత్ గుర్తింపు పొందాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ రూ.27 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అయితే అత్యధిక ప్రైజ్ ట్యాగ్ ఒత్తిడినో లేక మరే కారణమో తెలియదు కానీ రెండు సీజన్లలో రిషభ్ పంత్ తీవ్రంగా నిరాశపర్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో 269, ఐపీఎల్ 2026 సీజన్‌లో 312 పరుగులు మాత్రమే చేశాడు. బ్యాటర్‌గా విఫలమైన అతను కెప్టెన్‌గానూ తడబడ్డాడు. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించాలనే డిమాండ్లు వినిపించాయి. లీగ్ ఆరంభంలో రిషభ్ పంత్‌ను సంజీవ్ గోయెంకా మందలించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణమాల నేపథ్యంలోనే రిషభ్ పంత్ లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడేందుకు సిద్ధమయ్యాడనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌కు రీఎంట్రీ ఇచ్చినా సారథిగా కొనసాగేందుకు రిషభ్ పంత్ సుముఖంగా లేడని, కేఎల్ రాహుల్‌ను సారథిగా నియమించేందుకు ఫ్రాంచైజీ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లోనే ఈ నిర్ణయం తీసుకుంటారని ప్రచారం జరిగినా.. అది జరగలేదు. ఐపీఎల్ 2027 సీజన్‌లో కేఎల్ రాహుల్ ఢిల్లీని నడిపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్.. లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.13.25 కోట్ల భారీ ధరకు కుల్దీప్ యాదవ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రిటైన్ చేసుకుంది. ఐపీఎల్ 2022లో ఢిల్లీలో చేరిన కుల్దీప్.. 21 వికెట్లతో సత్తా చాటాడు. కానీ ఆ తర్వాత 10, 16, 15, 10 వికెట్లతో నిరాశపర్చాడు. కుల్దీప్ యాదవ్‌ను వదులుకునేందుకు ఢిల్లీ కూడా సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.





# వైభవ్ సూర్యవంశీని జట్టు నుంచి తప్పించాల్సింది

మైదానంలో గొడవకు దిగిన టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందని మాజీ క్రికెటర్, వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. ఓ మ్యాచ్ ఆడినవ్వకుండా పక్కన పెట్టి అతనికి గుణపాఠం చెప్పాల్సిందని అభిప్రాయపడ్డాడు.ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా శ్రీలంక-ఏతో ఉత్కంఠగా జరిగిన గత మ్యాచ్‌లో భారత్-ఏ సూపర్ ఓవర్‌లో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. సూపర్ ఓవర్ అనంతరం ఎగతాళి చేసిన శ్రీలంక ఆటగాడిని వైభవ్ సూర్యవంశీ నెట్టేయడం తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందించిన సంజయ్ మంజ్రేకర్.. అఫ్గానిస్థాన్-ఏతో జరిగిన మ్యాచ్‌కు వైభవ్ సూర్యవంశీని పక్కన పెట్టాల్సిందని అభిప్రాయపడ్డాడు.

# చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమం

**అర్జున్ సమాచారం జూన్ 25 మంచిర్యాల ప్రతినిధి:**

సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఎస్.డబ్ల్యూ.యం. రూల్స్ – 2026 ప్రకారం నాలుగు రకాల చెత్త సేకరణపై తాండూర్ మండలంలోని కిష్టంపేట గ్రామ పంచాయతీ 4వ వార్డులో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి జి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో, సర్పంచ్ సార్ల తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు ఇంటి వద్దనే చెత్తను తడి, పొడి, శానిటరీ, హానికర చెత్తలుగా నాలుగు రకాలుగా వేరు చేసి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడవేయరాదని తెలిపారు. అనంతరం చెత్త సేకరణ అవగాహన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉదయ్, వార్డు సభ్యులు మహాంకాళి కృష్ణమూర్తి, మేడి కవిత, కామెర ప్రణీత్ కుమార్, ఆత్రం ఉదయ్ కిరణ్, నాయకులు కామని శ్రీనివాస్, పట్టి పోశం, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా పెద్దమ్మ తల్లికి బోనాల సమర్పణ



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

కమాన్‌పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లికి గురువారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని 220 ముదిరాజ్ కుటుంబాలకు చెందిన భక్తులు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభంలో ప్రతి సంవత్సరం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోందని గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం గ్రామంలో జోగు తిరిగి సేకరించిన బియ్యంతో బోనం సిద్ధం చేసి అమ్మవారికి సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామంలోని ముదిరాజ్ మహిళలు తమ ఇళ్ల నుంచి డప్పుల చప్పుళ్ల నడుమ నెత్తిపై బోనాలు మోసుకుని ఊరేగింపుగా వెళ్లి పెద్దమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు నిర్వహించారు.

# భీమారంలో పోలీసుల ముమ్మర తనిఖీలు: ఎస్సై ఏ. రాజేందర్ ఆధ్వర్యంలో వాహనాల పరిశీలన



**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం , జూన్ 25:**

భీమారంలో మండల కేంద్రం లో సాయంత్రం పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. భీమారం సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) రాజేందర్ తన సిబ్బందితో కలిసి ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. రహదారిపై వెళ్తున్న ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను ఆపి పత్రాలను మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేపట్టారు. . హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతున్న వాహన దారులను ఆపి హెల్మెట్ పెట్టుకోమని కౌన్సిలింగ్ ఇచ్చారు. నంబర్ ప్లేట్లు సరిగ్గా లేని వాహనాలను, అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని ఆపి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేందర్ మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యూర్ పరిధిలో పది అంతస్తుల ఇందిరమ్మ ఇండ్లు:మంత్రి శ్రీనివాస్ రెడ్డి

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఆర్.డి.ఓ మరియు తహసీల్దార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణం తదితర అంశాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యూర్ పరిధిలో నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు అత్యంత సమీపంలోనే పది అంతస్తులతో ఈ ఇండ్లను నిర్మించనున్నారు. క్యూర్ పరిధిలో ఈ ఏడాది లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా, ప్రయోగాత్మకంగా తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి ఐదు వందల చొప్పున ఇళ్లను నిర్మించనున్నారు. ఇప్పటికే క్యూర్ పరిధిలోని ఇరవై ఆరు నియోజకవర్గాల్లో దాదాపు ఇరవై వరకు స్థలాలను అధికారులు గుర్తించారని తెలిపారు. ఈ నెల 28వ తేదీలోగా మిగిలిన ప్రాంతాలలో కూడా స్థలాలను ఖరారు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి స్థలానికి సంబంధించిన ప్రణాళికలు, డిజైన్లు, నిర్మాణ నమూనాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి జూలై మొదటి వారంలో పూర్తి వివరాలతో కూడిన బ్రోచర్‌ను కూడా విడుదల చేయనున్నట్టు తెలిపారు, క్యూర్ పరిధిలోని అత్యంత ప్రధాన ప్రాంతాల్లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న ఈ ఇండ్ల స్థలాల్లో, అన్ డివైడెడ్ షేర్ కింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని లబ్ధిదారులైన మహిళల పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయనున్నారు. రాష్ట్రంలో హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒకే మోడల్‌లో ఆర్.డి.ఓ, తహశీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరితగతిన పనులు ప్రారంభించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఈ సమీక్షలో ఆదేశించారు, ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేశ్ కుమార్, హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్ తో పాటు పలువురు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాటారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో తాడిచెర్ల గ్రామానికి చెందిన కుంట సదానందం కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాటారం మండలం గంగారం గ్రామంలో తాడిచెర్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేషరపు చంద్రయ్య మనవరాలి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులు ఆనందంగా, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని మోదీతో అమెజాన్ సీఈవో భేటీ.. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు

ప్రముఖ ఈ–కామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో తన వ్యాపార కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు సిద్ధమైంది. ప్రధాని నరేంద్రమోదీ తో కంపెనీ సీఈఓ ఆండీ జెస్సీ సమావేశమైన అనంతరం ఈ కీలక ప్రకటన వెలువడింది. 2026 నుంచి 2030 మధ్య కాలంలో దేశంలో ఏకంగా 48 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4.53 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఈ పెట్టుబడులతో భారత మార్కెట్‌పై తమకున్న దీర్ఘకాలిక నిబద్ధతను కంపెనీ మరోసారి స్పష్టంచేసింది. భారత్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను విస్తరించడానికి 2030 నాటికి అదనంగా 13 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టనున్నట్లు ఆండీ జెస్సీ తెలిపారు. దాంతో కేవలం ఏఐ, క్లౌడ్ రంగంలోనే అమెజాన్ మొత్తం పెట్టుబడి 21 బిలియన్ డాలర్లను దాటనుంది. ఈ పెట్టుబడుల ద్వారా ముంబై, హైదరాబాద్‌లలోని అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) డేటా సెంటర్ల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచనున్నారు. ఇది స్టార్టప్‌లు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ఏజెన్సీలకు కస్టమ్ ఏఐ చిప్స్, సురక్షిత క్లౌడ్ టెక్నాలజీలు, డెవలపర్ టూల్స్‌ను అందుబాటులోకి తెస్తుంది. తద్వారా ఆవిష్కరణలను వేగవంతం చేయవచ్చని కంపెనీ పేర్కొన్నది. ఈ సమావేశం అనంతరం ఆండీ జెస్సీ మాట్లాడుతూ.. దశాబ్దం క్రితం భారత్‌లోకి అడుగుపెట్టామని, అప్పటి నుంచి ఈ–కామర్స్, ఏఐ, క్లౌడ్ వ్యాపారాల్లో అద్భుతమైన వృద్ధిని చూస్తున్నామని అన్నారు. ప్రధాని మోదీ దార్శనికత అయిన 'వికసిత్ భారత్', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల సాధనకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. భారత్ వృద్ధి ప్రస్థానంలో దీర్ఘకాలిక భాగస్వామిగా కొనసాగుతామని స్పష్టంచేశారు. ఈ కొత్త పెట్టుబడులతో కలిపి 2010 నుంచి 2030 వరకు భారత్‌లో అమెజాన్ పెట్టిన మొత్తం పెట్టుబడుల విలువ 88 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. గత కొన్నేళ్లుగా భారత్‌లో 12 మిలియన్ల చిన్న వ్యాపారాలను డిజిటలైజ్ చేశామని, 20 బిలియన్ డాలర్ల విలువైన ఈ–కామర్స్ ఎగుమతులను సాధ్యం చేశామని, ప్రత్యక్షంగా, పరోక్షంగా 2.8 మిలియన్ల ఉద్యోగాలకు మద్దతు ఇచ్చామని అమెజాన్ కంపెనీ వివరించింది. అలాగే 10 మిలియన్ల భారతీయులకు క్లౌడ్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. భవిష్యత్తులోనూ భారత ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఏఐ ఆధారిత డిజిటలైజేషన్, ఎగుమతుల వృద్ధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారిస్తామని అమెజాన్ పేర్కొన్నది. రానున్న కాలంలో 3.8 మిలియన్ల ఉద్యోగాలకు మద్దతు ఇవ్వడం, 80 బిలియన్ డాలర్ల సంచిత ఎగుమతులు సాధించడం, 15 మిలియన్ల చిన్న వ్యాపారాలకు ఏఐ ప్రయోజనాలు అందించడం, 4 మిలియన్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఐ విద్యను అందించడం వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు అమెజాన్ వెల్లడించింది.

# రూ.15 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాదారుల నుంచి స్వాధీనం

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం పసుమాముల రెవెన్యూ పరిధిలో సుమారు రూ. 15 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అధికారులు ఎట్టకేలకు కబ్జాదారుల చెరనుంచి విడిపించారు. సర్వే నెంబర్ 386/1లో ఉన్న సుమారు 2,700 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఇటీవల కొందరు ఆక్రమించి, దాని చుట్టూ హద్దులుగా కడీలు పాతారు. ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తడంతో రెవెన్యూ యంత్రాంగం స్పందించి కఠిన చర్యలు చేపట్టింది. వాస్తవానికి ఫిర్యాదులు అందిన వెంటనే రెండ్రోజుల క్రితం ఆక్రమణ స్థలం వద్దకు వెళ్లిన అధికారులు కేవలం హెచ్చరిక బోర్డును మాత్రమే ఏర్పాటు చేసి మొక్కుబడిగా చేతులు దులుపుకున్నారు. అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు రావడం, దీనిపై మీడియాలో పెద్ద ఎత్తున ప్రచురితం కావడంతో యంత్రాంగం మళ్లీ కదిలింది. వెంటనే ఆ ప్రాంతం వద్దకు చేరుకున్న రెవెన్యూ అధికారులు, ఎస్ఐ రాము, జీపీవో దయానంద్ సమక్షంలో జేసీబీ సహాయంతో కబ్జాదారులు పాతిన హద్దు రాళ్లను, కడీలను పూర్తిగా తొలగించి ప్రభుత్వ స్థలాన్ని సురక్షితంగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అయితే, గతంలో కూడా ఇలాగే రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు పాతినప్పటికీ, కబ్జాదారులు వాటిని ఏమాత్రం లెక్కచేయకుండా తొలగించి మళ్లీ భూమిని ఆక్రమించుకున్న సంఘటనలు ఉన్నాయని స్థానికులు గుర్తుచేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, కేవలం హద్దులు తొలగించి, బోర్డులు పాతడంతోనే సరిపెట్టకుండా, ఆ స్థలం చుట్టూ తక్షణమే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆస్తులను కబ్జాకోరుల నుంచి శాశ్వతంగా పరిరక్షించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# బాల్క సుమన్ విడుదలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్: భీమారం నుండి భారీగా తరలిన కార్యకర్తలు

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం , జూన్ 25:**

చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అక్రమ అరెస్టు నుంచి నేడు విడుదల కానున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పండుగ వాతావరణం



నెలకొంది. బాల్క సుమన్ జైలు నుండి విడుదలవుతున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు భీమారం మండలం నుండి గులాబీ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లాయి. భీమారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో బయలుదేరారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే బాల్క సుమన్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని, న్యాయమే గెలిచి ఆయన ఈరోజు విడుదలవుతున్నారని పేర్కొన్నారు.

# సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం..

హైదరాబాద్‌లోని సికింద్రాబాద్‌లో గల ప్రముఖ వాణిజ్య భవనం స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భవనంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. దీంతో స్థానికంగా మరియు భవనంలో ఉన్నవారిలో తీవ్ర కలకలం రేగింది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. కాంప్లెక్స్‌లో షార్ట్ సర్క్యూట్ సంభవించడం వల్లే ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద స్థలంలో భారీ స్థాయిలో మంటలు ఎగిసిపడుతున్నాయి. స్థానికుల ద్వారా ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చేందుకు, ఇతర ప్రాంతాలకు అవి వ్యాపించకుండా అరికట్టేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# అయోధ్య నిధుల వివాదం.. 29వ తేదీన పిల్ లిస్టింగ్: సుప్రీంకోర్టు

అయోధ్య రామాలయంలో నిధులను దుర్వినియోగం చేశారని, ఆ ఘటనలో ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఓ పిటీషనర్ ఇవాళ ఆశ్రయించాడు. అయితే జూన్ 29వ తేదీన సోమవారం కోర్టుకు వచ్చి పిల్‌ను దాఖలు చేసుకోవాలని ఆ పిటీషనర్‌కు సుప్రీంకోర్టు చెప్పింది. నిధుల దుర్వినియోగం అంశంపై దర్యాప్తునకు ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేయాలని, అలాగే నిర్దేశిత సమయంలోగా నిధులపై దర్యాప్తును పూర్తి చేయాలని ఆ పిటీషన్‌లో కోరారు. సీబీఐ నేతృత్వంలోని సిట్ ప్రస్తుతం అయోధ్య నిధులపై దర్యాప్తు చేపడుతున్న విషయం తెలిసిందే. అడ్వకేట్లు అజయ్ కుమార్ రాయ్, దినేశ్ కుమార్ యాదవ్.. కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. కోట్లాది భక్తుల, దాతల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రజాప్రయోజనాల రక్షణ కోసం నిధుల నిర్వహణ అంశంలో ఓ రెగ్యులేటరీ వ్యవస్థను తయారు చేయాలని కోరుతూ కేంద్రం, యూపీ సర్కారు, రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టుకు ఆదేశాలు ఇవ్వాలని ఆ పిటీషన్‌లో కోరారు. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ తో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు విన్నది. లిస్టింగ్ కోసం సోమవారం పిల్ దాఖలు చేయాలని కోర్టు సూచించింది.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సీపీడీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎఫ్ఆర్ఎస్ (ఖీ=ూ) ద్వారా హాజరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి చిన్నారికి నాణ్యమైన భోజనం, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గర్భిణులు, బాలింతలకు పాలు, కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించాలని ఆదేశించారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి అక్కడే భోజనం చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, మాతా–శిశు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సకాలంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. చిన్నారులకు ఆటపాటల ద్వారా అభ్యాసం కల్పిస్తూ నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలని, అవసరమైన ఆట వస్తువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సోమవారం కేంద్రాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాల నాణ్యతను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, బాలామృతంతో పాటు ప్రభుత్వం అందించే అన్ని పోషకాహార పదార్థాలు సక్రమంగా పంపిణీ అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు. జులై 1న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, హాజరు, విద్యాభివృద్ధిపై వారి అభిప్రాయాలు, సూచనలు స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్నారుల బరువును క్రమం తప్పకుండా నమోదు చేసి ఎదుగుదలను పర్యవేక్షించాలని, పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి కాళిందిని, సీపీడీవోలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## బాల్క సుమన్‌కు ఘన స్వాగతం పలికేందుకు హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**అర్జున్ సమాచారం జూన్ 25 మంచిర్యాల ప్రతినిధి:**

చంచల్‌గూడ జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విడుదల కానున్న నేపథ్యంలో ఘన స్వాగతం పలికేందుకు బీఆర్ఎస్ కోటపల్లి మండల కార్యకర్తలు హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా బాపు నాయక్, రాజ్‌కుమార్ యాదవ్, పూనం చెందు, తిరుపతి, రమేష్ తదితరులు భారీ సంఖ్యలో స్వాగత కార్యక్రమంలో పాల్గొనేందుకు పయనమయ్యారు. బాల్క సుమన్ విడుదలతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొన్నట్లు కార్యకర్తలు పేర్కొన్నారు. నేతకు సంఘీభావం తెలియజేస్తూ ఘన స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వెల్లడించారు.

## నామకరణ మహోత్సవంలో పాల్గొన్న తొట్ల తిరుపతి యాదవ్



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన కేశవేని శ్రీకాంత్ కుమారుడి నామకరణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో కూడిన భవిష్యత్తు కలగాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం తదితరులు పాల్గొన్నారు.

## కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య



**జగిత్యాల ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25**

జగిత్యాల పట్టణంలో చేపట్టిన ూ×= కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ూ×= కార్యక్రమంపై దీూశీ లు,బూత్ లెవెల్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని, జగిత్యాల జిల్లా ప్రజలు ఇట్టి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మానపురి మహేష్ జమున,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సిరిపురం మహేందర్, ఎన్నారై సెల్ ుజూఎఇకన్వీనర్ చాంద్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ కన్నా నాయకులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పిలుపుతో ముదిగుంటలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు:

**అర్జున్ సమాచారం జూన్ 25 మంచిర్యాల ప్రతినిధి:**

జైపూర్ మండలం, మంచిర్యాల జిల్లా:పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేపట్టిన "గూటు గ్రామం" కార్యక్రమంలో భాగంగా జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జైపూర్ మండల ఇన్‌చార్జి ఇరిగిరాల మల్లేష్ మాదిగ మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాట ఫలితంగానే ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమైందని పేర్కొన్నారు. గ్రామాల్లో బడికి వెళ్లని బాలబాలికలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని పిలుపునిచ్చారు. చదువే మనకు గొప్ప ఆయుధమని, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే విద్యనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా గద్దె నిర్మించి జెండా ఆవిష్కరణ చేపట్టాలని కోరారు. అనంతరం ముదిగుంట గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీని ప్రకటించారు.



## పడవలపై పారుతున్న తెలంగాణ మద్యం.. సరిహద్దు దాటి సాగుతున్న అక్రమ రవాణా:



**అర్జున్ సమాచారం జూన్ 25 మంచిర్యాల ప్రతినిధి:**

వేమనపల్లి మండలం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో మండల కేంద్రంలోని మద్యం విక్రయ కేంద్రం నుంచి మద్యం అక్రమంగా సరిహద్దులు దాటుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గోదావరి నదిలో నాటు పడవలను వినియోగించి లక్షల రూపాయల విలువైన మద్యాన్ని మహారాష్ట్ర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. మండల కేంద్రంలోని మద్యం విక్రయ కేంద్రంలో వినియోగదారులు కోరుకున్న బ్రాండ్లు అందుబాటులో లేకపోతుండగా, అదే మద్యం పొరుగు రాష్ట్రంలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అక్రమ రవాణా వెనుక కొందరు ప్రభావశీలుల అండ ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో మద్యం అక్రమ రవాణా నిరంతరం సాగుతున్నప్పటికీ సంబంధిత శాఖల పర్యవేక్షణ కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## డీ-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన డీసీపీ.. బాధితులకు ఆటవస్తువుల పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసైన బాధితులను తిరిగి సాధారణ జీవన విధానంలోకి తీసుకురావడం, వారి మానసిక స్థితి, ప్రవర్తనలో సానుకూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్‌ను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సందర్శించారు. ఆయనతో పాటు గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీ–అడిక్షన్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సేవలు, చికిత్స పురోగతిపై వైద్యులు, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వ్యసనానికి గురైన వారు తిరిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా వైద్య, మానసిక, సామాజిక సహాయాన్ని అందించేందుకు పోలీసులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని డీసీపీ సూచించారుచికిత్స పొందుతున్న బాధితుల్లో మానసిక ఉల్లాసం, సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో అందించిన క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులు తదితర ఆటవస్తువులను డీసీపీ పంపిణీ చేశారు. మత్తు పదార్థాల వ్యసనం నుంచి పూర్తిగా బయటపడేందుకు వైద్య చికిత్సతో పాటు మానసిక ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల




సహకారం, సమాజం నుంచి నిరంతర మద్దతు కూడా అవసరమని అధికారులు తెలిపారు. వ్యసనానికి గురైన వారిని చిన్నచూపు చూడకుండా, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

## గ్రామాల్లో పీరీల సందడి



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

కమాన్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో మొహరం వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. మొహరం ఎనిమిదో రోజు సందర్భంగా గుండారం, జూలపల్లి, పేరాపల్లి, రొంపికుంట, నాగారం తదితర గ్రామాల్లో పీరీల ఊరేగింపులు ఘనంగా నిర్వహించారు. ఉదయం పీరీలను లేపి డప్పుల వాయిద్యాల నడుమ గ్రామ వీధుల గుండా ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పీరీల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలు వేడుకల్లో పాల్గొని భక్తిశ్రద్ధలు చాటుకున్నారు శుక్రవారం గ్రామాల్లో మాట్కీలను తీసి పీరీల వద్ద సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారంతో మొహరం వేడుకలు ముగియనున్నాయి.

## మాజీ ఎంపీపీ కోలేటి మారుతిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

కమాన్‌పూర్ మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోలేటి మారుతిని గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని స్వగ్రామానికి తిరిగి వచ్చిన సందర్భంగా కోలేటి మారుతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని గాండ్ల మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ కాంగ్రెస్ మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అప్సర్, మాజీ మైనార్టీ మండల అధ్యక్షుడు జావిద్, కాంగ్రెస్ నాయకులు కడుపు రాజేశం, బుర్ర సత్యం తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి: ఎస్సై కొట్టే ప్రసాద్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25: వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనాలు, కార్లకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలని కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ సూచించారు. పెద్దపల్లి––మంథని ప్రధాన రహదారిపై కమాన్‌పూర్ ఆదివారం మార్కెట్ సమీపంలో గురువారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దారిన వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, వాహనాలకు సంబంధించిన పత్రాలను తనిఖీ చేశారు. ఇటీవల వాహనాల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణ కోసం తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. వాహనదారులు అన్ని డాక్యుమెంట్లను వెంట ఉంచుకోవడంతో పాటు నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఎస్సై ఖలీల్ ఖాన్, మల్లయ్య తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
సినిమా
CINEMA



## ఫైనల్ టచ్‌లో సుజిత్ స్క్రిప్ట్ .. ఓజీ2లో హీరోయిన్‌గా కలువ కళ్ల సుందరి

స్టార్ పవన్ కళ్యాణ్, దర్శకుడు సుజిత్ కాంబినేషన్‌లో రూపొందిన 'హ+' సినిమా భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'హ+-2' తెరకెక్కబోతుందనే వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. మొదటి భాగం విడుదలైన కొద్ది రోజులకే సీక్వెల్‌పై చర్చలు మొదలుకావడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం 'హ+-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం చివరి దశలో ఉన్నాయని తెలుస్తోంది. దర్శకుడు సుజిత్ కథకు ఫైనల్ టచ్ ఇస్తున్నారని, త్వరలోనే ప్రీ-ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగం పుంజుకునే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. సీక్వెల్‌ను మొదటి భాగం కంటే మరింత భారీ స్థాయిలో, పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.



## పౌరాణిక యోధుడిగా సల్మాన్ ఖాన్.. భారీ పీరియాడిక్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస భారీ ప్రాజెక్ట్‌లతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. యాక్షన్, మాస్ ఎంటర్‌టైనర్ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న సల్మాన్.. ఇప్పుడు పూర్తిగా భిన్నమైన పాత్రల వైపు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా ఆయన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పీరియాడిక్ పాత్రలో కనిపించబోతున్నారనే వార్తలు బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ దర్శకుడు రాకేశ్ ఓం ప్రకాశ్ మెహ్రా ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నట్లు సమాచారం. 'రంగ్ దే బసంతీ', 'భాగ్ మిల్ఖా భాగ్' వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ఆయన ఇటీవల సల్మాన్ ఖాన్‌కు ఒక భారీ పీరియాడిక్ కథను వినిపించినట్లు బాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ కథలో చరిత్రలో ప్రముఖ స్థానం సంపాదించిన ఒక యోధుడి పాత్రను సల్మాన్ పోషించనున్నారని సమాచారం. కథ, పాత్ర రెండూ సల్మాన్‌ను బాగా ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం సల్మాన్ ఖాన్ తన లుక్‌ను పూర్తిగా మార్చుకోనున్నారని టాక్ వినిపిస్తోంది. పాత్రకు తగ్గట్టుగా ప్రత్యేక శిక్షణ తీసుకోవడంతో పాటు కత్తిసాము, గుర్రపు స్వారీ వంటి అంశాల్లో కూడా శిక్షణ పొందనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు మాస్ హీరోగా, యాక్షన్ స్టార్‌గా కనిపించిన సల్మాన్.. ఈసారి చారిత్రాత్మక నేపథ్యం ఉన్న పాత్రలో ఎలా కనిపిస్తారో అనే ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది.



## మహిళా గూఢచారి సాహసాలు

'ఆల్ఫా' సినిమా మహిళల దృఢమైన వ్యక్తిత్వానికి ప్రతీకలా ఉంటుందని చెప్పింది అగ్ర కథానాయిక అలియాభట్. ఆమెతో పాటు శార్వరి వాఘ్ ప్రధాన పాత్రలో నటించిన ఫీమేల్ ఓరియెంటెడ్ స్పైథ్రిల్లర్ 'ఆల్ఫా' జూలై 3న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా అలియాభట్ చిత్ర విశేషాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకుంది. ఈ కథ ఇద్దరు నాయికల చుట్టూ తిరుగుతుందని, అదే తనకు ఎక్కువగా సంతోషాన్ని కలిగించిన అంశమని తెలిపింది. 'నా కెరీర్‌లోని అత్యుత్తమ చిత్రాల్లో ఇదొకటని గర్వంగా చెప్పగలను. రోమాంచితమైన పోరాట ఘట్టాలు, అనూహ్యమైన మలుపులు, సాహసాలతో కూడిన సరికొత్త ప్రపంచంలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్తుంది. మొత్తంగా 'ఆల్ఫా' ఆటిట్యూడ్‌కి, సెలబ్రేషన్‌కి ప్రతీక' అని అలియాభట్ పేర్కొన్నది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా ఈ సినిమా రానుంది. ఆదిత్యచోప్రా నిర్మాణంలో శివ్ రవాలీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.



## ఓ ఉపాధ్యాయుడి కథ 'సూపర్ సుబ్బు'

సందీప్‌కిషన్, మిథిలా పాల్కర్ జంటగా నటిస్తున్న కామెడీ వెబ్‌సిరీస్ 'సూపర్ సుబ్బు' ట్రైలర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సిరీస్ జూలై 2 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇందులో సందీప్‌కిషన్ సుబ్రహ్మణ్యం అలియాస్ సుబ్బు అనే ఉపాధ్యాయుడి పాత్రలో కనిపించనున్నారు. మాకిపూర్ అనే గ్రామానికి టీచర్‌గా వెళ్లిన అతనికి అక్కడ ఎదురైన పరిస్థితులు, జీవితాన్ని మార్చే సంఘటనల నేపథ్యంలో ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. ఈ సిరీస్‌లో సాధారణ ప్రజలు మాట్లాడటానికి సంకోచించే ఓ సీరియస్ అంశాన్ని హాస్యం, భావోద్వేగాలు మేళవించి చెప్పే ప్రయత్నం చేశామని, సమస్యను పరిష్కరించాలనుకొని తానే ఇబ్బందుల్లో చిక్కుకునే ఉపాధ్యాయుడిగా తన పాత్ర ఆద్యంతం వినోదభరితంగా సాగుతుందని సందీప్‌కిషన్ తెలిపారు. హాస్యంతో పాటు మానవ సంబంధాల ఆవశ్యకతను చర్చించే సినిమా ఇదని కథానాయిక మిథిలా పాల్కర్ పేర్కొన్నది. ఈ సిరీస్‌లో బ్రహ్మానందం, గెటప్ శ్రీను, మానస చౌదరి తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.






## దక్షిణాదిలో ఆ స్వేచ్ఛ లేదు!

దక్షిణాది సినీరంగంపై అగ్ర కథానాయిక తమన్నా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దక్షిణాది సినిమాల్లో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తుందని, కథానాయికల్ని గ్లామరస్‌గా చూపించడానికే అధిక ప్రాధాన్యతనిస్తారని తమన్నా వ్యాఖ్యానించింది. 'హిందీ చిత్రసీమలో రెండు రకాల నటులుంటారు. కొందరు అభినయప్రధాన పాత్రల్ని ఎంచుకొని కెరీర్‌ను తీర్చిదిద్దుకుంటారు. మరికొందరేమో కేవలం గ్లామర్‌కే పరిమితమవుతారు. బాలీవుడ్‌లో ఈ రెండింటిలో ఏదో ఒకటి ఎంచుకునే స్వేచ్ఛ ఉంది. కానీ దక్షిణాదిలో మాత్రం నటన, గ్లామర్‌ను బ్యాలెన్స్ చేయాల్సి ఉంటుంది' అని తమన్నా పేర్కొన్నది. ఆమె మాటలపై దక్షిణాది అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. తెలుగు, తమిళం ద్వారానే స్టార్‌డమ్‌ను సంపాదించుకొని విశ్వాసం లేకుండా ఇలాంటి మాటలు మాట్లాడటం తగదని నెటిజన్లు సోషల్‌మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు.

# అతివేగమే ప్రమాదానికి కారణం.. విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు.. యువకుడు మృతి





**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25**

పెద్దపల్లి జిల్లా మంథని మండలంలో బుధవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. మంథని మండలం అక్కేపల్లి గ్రామానికి చెందిన వేల్పుల మణికంఠ (24) తన స్నేహితులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా, పుట్టపాక బస్టాప్ సమీపంలో అతివేగంతో వెళ్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న మణికంఠ అక్కడికక్కడే మృతి చెందగా, కారులో ఉన్న మరో ముగ్గురికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మల్లయ్య తెలిపారు. ప్రాథమికంగా అతివేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# జేఎన్టీయూ ఉద్యోగి బొబ్బిలి శ్రీనివాస్ మృతి.. మంథనిలో విషాదం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25**



మంథని పట్టణానికి చెందిన జేఎన్టీయూ ఉద్యోగి బొబ్బిలి (గట్టు) శ్రీనివాస్ (57) ఆకస్మిక మృతి మంథని పట్టణంలో విషాదాన్ని నింపింది. అందరితో కలుపుగోలుగా వ్యవహరించే ఆయన మృతి చెందిన వార్త తెలిసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, తోటి ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.ప్రస్తుతం జేఎన్టీయూలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. మంథనిలోని దేవాలయాల్లో జరిగే భజన, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ తన భజన గీతాలతో భక్తులను అలరించేవారు. ఆయన సౌమ్య స్వభావం, అందరినీ ఆప్యాయంగా పలకరించే తీరు కారణంగా పట్టణంలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు.ఇటీవలే మంథనిలో నూతన గృహాన్ని నిర్మించుకుని కుటుంబంతో ఆనందంగా జీవిస్తున్నారు. కుమార్తె అమెరికాలో స్థిరపడగా, కుమారుడు లండన్‌లో ఉన్నత విద్య పూర్తి చేసి ఇటీవలే మంథనికి వచ్చాడు. కుటుంబ సభ్యులంతా ఆనందంగా ఉన్న సమయంలో శ్రీనివాస్ ఆకస్మికంగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. శ్రీనివాస్ మృతి పట్ల తోటి ఉద్యోగులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న రొడ్డ బాపన్న, చిందం మహేష్



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25**

కమాన్‌పూర్‌లోని ఆదివరాహ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పన్నూర్ గ్రామానికి చెందిన పెరుమాండ్ల శివాజీ -- వెన్నెలల వివాహ వేడుకలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన వారు, వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యుడు పెరుమాండ్ల శంకర్, వార్డ్ సభ్యుడు చేతి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అండాళమ్మ కాలనీలో దారుణం.. వ్యక్తిని కత్తులతో పొడిచి హత్య:

**అర్జున్ సమాచారం జూన్ 25 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల, జూన్ 25: మంచిర్యాల పట్టణంలోని అండాళమ్మ కాలనీ జలగుట్ట ప్రాంతంలో ఓ వ్యక్తి హత్యకు గురైన ఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతానికి చెందిన లాక్‌పతి అనే వ్యక్తిని గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు సమాచారం.స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.హత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, నిందితుల కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# చదువురాని దద్దమ్మ పుట్ట మధు వాక్యాలను ఖండించిన మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25**



: మంథనిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేత పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదుల వెంకన్న, సీనియర్ నాయకుడు ఎరుకల ప్రవీణ్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సేగ్గం రాజేశం మాట్లాడుతూ బీఆర్ఎస్ నిర్వహించిన బీఎల్ఏ శిక్షణ తరగతుల్లో కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు.పుట్ట మధు తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడే ముందు తనకు రాజకీయాల్లో అవకాశం కల్పించిన దుద్దిల్ల శ్రీపాదరావును గుర్తు చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పనిచేసిన సీనియర్ నాయకుల సేవలను విస్మరించడం తగదన్నారు.మంథని నియోజకవర్గంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రోడ్లు, భవనాలు తదితర పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు.రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటల్లోనే చెల్లింపులు జరుగుతున్నాయని, ఈ నెల 30న రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీను బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రారంభం



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని 2వ, 13వ వార్డుల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. రెవెన్యూ డివిజనల్ అధికారి కసబోయిన సురేష్, మండల రెవెన్యూ అధికారి అరిఫొద్దీన్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఈ ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్డీవో కసబోయిన సురేష్ ఓటర్లతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు.ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# ఓడేడు సర్పంచ్ చేసిన ఆరోపణలు అవాస్తవం: బాధిత రైతులు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత సర్వే నంబర్ 402 భూమిపై చేసిన ఆరోపణలను గ్రామానికి చెందిన రైతులు ఖండించారు. కాసర్ల లక్ష్మీనరసింహారెడ్డి, కాసర్ల రవీందర్ రెడ్డి, కొలిపాక చంద్రయ్య, బిక్కినేని కర్ణాకర్ రావు గురువారం విలేకరులతో మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయాన్ని, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువస్తున్నట్లు తెలిపారు.సర్వే నంబర్ 402లోని భూమిని సీలింగ్ భూమిగా పేర్కొంటూ సర్పంచ్ జిల్లా కలెక్టర్‌కు తప్పుడు సమాచారంతో వినతిపత్రం సమర్పించారని ఆరోపించారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం 1957 నుంచే సర్వే నంబర్ 402 పట్టా భూమిగా నమోదై ఉందని, ఈ భూమి తమ పెద్దల నుంచి సంక్రమించిందని వివరించారు.1976లో తమ తండ్రి కాసర్ల రామకృష్ణారెడ్డి పేరున ఉన్న 61.19 ఎకరాల భూమిలో, 1981లో 26.29 ఎకరాలను ప్రభుత్వానికి అప్పగించి, మిగిలిన 34.30 ఎకరాలను 1982లో సర్వే శాఖ ద్వారా పట్టా భూమిగా నమోదు చేయించుకున్నట్లు తెలిపారు.ఆ 34.30 ఎకరాల భూమిని కొలిపాక చంద్రయ్య, బిక్కినేని కర్ణాకర్ రావులకు విక్రయించేందుకు ప్రయత్నించగా ప్రొహిబిషన్ జాబితాలో ఉండటంతో ఎన్‌ఓసీ కోసం గత ఎనిమిదేళ్లుగా జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం జూన్ 23న సంబంధిత అధికారులు స్థల పరిశీలన కూడా నిర్వహించారని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే సర్వే నంబర్ 402లోని 62 ఎకరాలు సీలింగ్ భూమి అని సర్పంచ్ ఆరోపించడం తగదన్నారు. నిజంగా ఆధారాలు ఉంటే వాటిని జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేయవద్దని సూచించారు. గ్రామ పెద్దగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నిరాధార ఆరోపణలు మానుకోవాలని సర్పంచ్‌కు హితవు పలికారు.



# రెండు రోజుల పాటు తెలంగాణలో భారీ వర్షాలు.. పెద్దపల్లి జిల్లాకు ఎల్లో అలర్ట్




**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఇది ఊరటనిచ్చే పరిణామంగా భావిస్తున్నారు.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. ఈ నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.పెద్దపల్లి జిల్లాతో పాటు ఆదిలాబాద్, కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం తదితర జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.అలాగే ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముండటంతో ఎల్లో అలర్ట్ ప్రకటించింది.హైదరాబాద్ నగరంలో పగటి వేళల్లో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, సాయంత్రం, రాత్రి సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# శిశు మరణాల రేటు తగ్గింపే లక్ష్యంగా 'సంకల్ప్' జిల్లా స్థాయి సమావేశం

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచారం, జూన్ 25:**

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో 'సంకల్ప్' జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలో శిశు మరణాల రేటు (×వీ=), నవజాత శిశు మరణాల రేటు (చీవీ=)ను సింగిల్ డిజిట్ స్థాయికి తీసుకురావడమే లక్ష్యంగా సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.గర్భిణులను ప్రారంభ దశలోనే నమోదు చేయడం, హైరిస్క్ గర్భిణులను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టడం, అవసరమైన వారికి యాంటీనేటల్ స్టెరాయిడ్స్ అందించడం, ప్రసవం అనంతరం తల్లిపాలను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవడం, ప్రసవ సమయంలో పిండం గుండె స్పందన (ఎఫ్‌హెచ్‌ఆర్)ను నిరంతరం పర్యవేక్షించడం, ఎస్ఎన్‌సీయూ సేవలను మరింత బలోపేతం చేయడం, ప్రతి హైరిస్క్ గర్భిణికి బర్త్ ప్లానింగ్ రూపొందించడం, ఇంటి వద్ద నవజాత



శిశు సంరక్షణ (హెచ్‌బీఎన్‌సీ) సందర్శనలను పటిష్టం చేయడం వంటి అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో నవజాత శిశు మరణాల రేటు (ఎన్ఎంఆర్) 3.3, శిశు మరణాల రేటు (ఐఎంఆర్) 4.2గా ఉందని అధికారులు తెలిపారు. ఈ రేటును మరింత తగ్గించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్టులు, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.